# ప్రథమ అధ్యక్షత్వ మరియు దర్శించి బోధించు సందేశములు, జూలై 2012
# ప్రథమ అధ్యక్షత్వ సందేశము, జూలై 2012

## ఎల్లప్పుడు మధ్యలో

**అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ చేత**

**ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారులు**

**అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్**

ప్రపంచపు అనేక కేలండర్లు, జూలైను సంవత్సరములో మధ్యదిగా గుర్తిస్తాయి. విషయాల ఆరంభములు మరియు ముగింపులు జరుపబడి మరియు గుర్తించబడినప్పటికిని, విషయాల మధ్యవి తరచుగా గమనించబడవు.

ఆరంభములు తీర్మానములు చేయుట కొరకు, ప్రణాళికలను ఏర్పరచుట కొరకు, శక్తి పెల్లుబు కొరకు ఉన్న సమయములు. ముగింపులు పరిసమాప్తి కొరకు మరియు పూర్తి చేయుట లేక కోల్పోయిన భావనలను కలిగియుండే కాలములు. కాని సరియైన దృక్పథముతో, *విషయాల మధ్యలో* మనకై మనము విచారించుట జీవితమును కాస్త సరిగా గ్రహించుటకు సహాయపడుట మాత్రమే కాదు కాని కాస్త ఎక్కువ అర్థవంతముగా జీవించుటకు కూడ మనకు సహాయపడును.

### మిషనరీ కార్యము మధ్య

మన యౌవన మిషనరీలతో నేను మాట్లాడినప్పుడు, వారు తమ మిషన్ల మధ్యలో ఉన్నారని తరచుగా నేను వారికి చెప్తాను. ఆ రోజు ముందు వారు వచ్చినా లేక రేపు వారు ఇంటికి తిరిగి వెళ్లుతున్నా, ఎల్లప్పుడు మధ్యలో ఉన్నట్లుగా తమకుతాము భావించమని నేను వారిని అడుగుతాను.

క్రొత్త మిషనరీలు ప్రభావవంతముగా ఉండుటకు తమకు అస్సలు అనుభవము లేదని భావించవచ్చు, మరియు ఆవిధంగా వారు ఆత్మవిశ్వాసం మరియు ధైర్యముతో మాట్లాడుట లేక పనిచేయుట ఆలస్యము చేయవచ్చు. వారి మిషన్లను పూర్తి చేయుట సమీపించిన కాలానుగుణమైన మిషనరీలు తమ మిషన్లు ముగిసిపోతున్నాయని విచారించవచ్చు, లేక వారి మిషన్లు పూర్తయిన తరువాత వారేమి చేస్తారో లోతుగా ఆలోచించుటకు వారు నిదానించవచ్చు.

పరిస్థితులేవైనా మరియు వారు ఎక్కడ సేవ చేసినా, సత్యమేదనగా ప్రభువు యొక్క మిషనరీలు ప్రతీరోజు సువార్త యొక్క లెక్కలేనన్ని విత్తనాలను నాటుతున్నారు. వారి మిషన్ల మధ్యలో ఉన్నట్లు ఎల్లప్పుడు తమకై తాము ఆలోచించుట ప్రభువు యొక్క ఈ విశ్వాసులైన ప్రతినిధులను ప్రోత్సహించును మరియు ఉత్తేజపరచును. పూర్తి-కాల మిషనరీలకు ఉన్నట్లుగా, మనందరికి ఆవిధంగా ఉండును.

మనము ఎల్లప్పడు మధ్యలో ఉన్నాము

దృష్టికోణంలో ఈ మార్పు మనస్సు యొక్క సాధారణమైన చమాత్కారము  కంటె ఎక్కువ. మనము ఎల్లప్పడు మధ్యలో ఉన్నామనే ఆలోచన వెనుక శ్రేష్ఠమైన వాస్తవమున్నది. ఒక పటముపై మన ప్రదేశమును మనము చూచిన యెడల, ప్రారంభములో మనమున్నామని చెప్పటకు మనము శోధించబడతాము. కాని మరింత దగ్గరగా మనము చూచిన యెడల, మనమెక్కడ ఉన్నప్పటికిని మనము ఒక విశాలమైన ప్రదేశము మధ్యలో మాత్రమే ఉన్నాము.

అది స్థలముతో ఉన్నట్లుగా, కాలముతో అవిధంగా ఉన్నది. మనము మన జీవితాల ఆరంభము లేక ముగింపులో ఉన్నట్లు భావించవచ్చు, కాని మనము నిత్యత్వము యొక్క నేపథ్యానికి వ్యతిరేకంగా ఉన్నచోటను మనము చూసినప్పడు----లెక్కించుటకు మన సామర్థ్యమును మించిన కాలము మన ఆత్మ ఉనికిలో ఉన్నదని మనము గ్రహించినప్పడు మరియు, యేసు క్రీస్తు యొక్క పరిపూర్ణమైన త్యాగము మరియు ప్రాయశ్చిత్తము వలన, రాబోవు నిత్యత్వము కొరకు మన ఆత్మ ఉండునని---మనము నిజముగా మధ్యలో ఉన్నామని మనము గుర్తించగలము.

ఇటీవల, నా తల్లిదండ్రుల సమాధిపైన తలరాయిని మరలా చేయుటకు ప్రభావితం చేయబడినట్లు భావించాను. సమాధి స్థలమునకు కాలము అంత దయగా లేదు, మరియు వారి మాదిరికరమైన జీవితాలకు ఒక క్రొత్త తలరాయి మరింత యుక్తమైనదని నేను భావించాను. తలరాయిపై సాధాణంగా ప్రాముఖ్యతలేని చిన్న డాష్ చేత జతపరచబడిన పుట్టిన తేదీలు మరియు మరణ తేదీలను నేను చూసినప్పడు, ఒక జీవన కాలము యొక్క ఈ చిన్న చిహ్నము గొప్ప జ్ఞాపకాలతో నా మనస్సును మరియు నా హృదయమును నింపాయి. ఈ విలువైన జ్ఞాపకాలలో ప్రతీఒక్కటి నా తల్లిదండ్రుల జీవితాల మధ్యలో మరియు నా జీవితం మధ్యలో ఒక క్షణమును ప్రతిబింబించాయి.

మన వయస్సు ఎంతైనా, మన ప్రదేశము ఏదైనా, మన జీవితాలలో విషయాలు సంభవించినప్పడు, మనము ఎల్లప్పడు మధ్యలో ఉన్నాము. ఇంకా అధికమైనది, మనము శాశ్వతంగా మధ్యలో ఉంటాము.

మధ్యలో ఉండుటకు నిరీక్షణ

అవును, మన జీవితకాలములంతటా ఆరంభ క్షణాలు మరియు ముగింపు క్షణాలుంటాయి, కానిఇవి మన నిత్య జీవితాల గొప్ప మధ్యలో మార్గం వెంబడి గుర్తులు మాత్రమే. మనము ఆరంభము వద్ద ఉన్ననూ లేక ముగింపులో ఉన్నప్పటికినీ, మనము యౌవనులు లేక వృద్ధులమైనప్పటికినీ, సేవ చేయుటకు మన సామర్థ్యమును పరిమితం చేయు ఆలోచనలేవైనను ప్రక్కకు పెట్టి మరియు ఆయన చిత్తము మన జీవితాలను రూపించుటకు అనుమతించిన

యెడల ఆయన ఉద్దేశముల కోసం ప్రభువు మనల్ని ఉపయోగించును.

కీర్తనాకారుడు చెప్పను, “ఇది యెహోవా ఏర్పాటు చేసిన దినము; దీనియందు మనము ఉత్సహించి సంతోషించెదము” (కీర్తనలు 118:24). అమ్యులెక్ మనకు గుర్తు చేయును “ఈ జీవితము దేవుని కలుసుకొనుటకు మనుష్యులు సిద్ధపడు సమయమైయున్నది; అవును, ఇదిగో *ఈ జీవితము యొక్క దినము* మనుష్యులు వారి పనులు చేయు దినము” (ఆల్మా 34:32; వివరణ చేర్చబడింది). ఒక కవి కావ్యములో తలపోసుకొనెను, “శాశ్వతము---ఇప్పడు కలిగియున్నది.”1

ఎల్లప్పడు మధ్యలో ఉండుట అనగా ఆట ఎన్నడూ ముగియదు, నిరీక్షణ ఎన్నడూ కోల్పోబడదు, ఓటమి ఎన్నడూ ముగింపు కాదు. మనమెక్కడ ఉన్నా లేక మన పరిస్థితులేవైనప్పటికినీ, నిత్యత్వము యొక్క ఆరంభములు మరియు నిత్యత్వము యొక్క ముగింపులు మన యెదుట విస్తరించబడియున్నవి.

మనము ఎల్లప్పడు మధ్యలో ఉన్నాము.

వివరణ

1.Emily Dickinson, “Forever—is composed of Nows,” in *The Complete Poems of Emily Dickinson,* ed. Thomas H. Johnson (1960), 624.

ఈ సందేశమును బోధించుట

వారు ఏదైనా ఆరంభములో ఉన్నా లేక ముగింపులో ఉన్నప్పటికినీ, ఏవిధంగా వారు “ఎల్లప్పడు మధ్యలో ఉన్నారు,” కుటుంబముతో చర్చించుటకు ఆలోచించుము. గతముపై విచారించకుండా లేక తదుపరి కార్యక్రమము లేక ప్రాజెక్టు కోసం వేచియుండకుండా వారి ప్రస్తుత కార్యక్రమాలపై వారి శాయశక్తులా చేయమని వారిని ప్రోత్సహించుము. ఈ సలహాను అమలు చేయటానికి మరియు వారి లక్ష్యమును సాధించాలని వారు ఆశిస్తూ తేదిని ఏర్పరుచుటకు ఒక కుటుంబముగా వారు చేయగల ఒక విషయమును ఎన్నుకొనమని వారికి సూచించుటకు మీరు కోరవచ్చును.

ఒక మిషను కోసం మీ సిద్ధపాటు మధ్యలో

వారి మిషన్ల మధ్యలో ఉన్నట్లు వారికి వారే ఆలోచించుకోమని అధ్యక్షులు ఉక్‌డార్ఫ్ మిషనరీలకు చెప్పచున్నారు. ఈ భావన మీ మిషను సిద్ధపాటుకు కూడ అన్వయించవచ్చు: మీరు 12 లేక 18 వారైనా, ఒక మిషను సేవ చేయుటకు మీరు సిద్ధపడవచ్చును.
మీ మిషను సిద్ధపాటు “మధ్యలో” మీరు చేయగల కొన్ని విషయాలేవి?

• దేవాలయమునకు హాజరగుటకు ఎల్లప్పడు యోగ్యత కలిగియుండుము.

•మీ ప్రేరేపణలను వ్రాయుట మరియు వాటిపై పనిచేయుట ద్వారా పరిశుద్ధాత్మ నుండి గుర్తించుట నేర్చుకొనుము.

•మిషనరీల కొరకు ప్రార్థన చేయుము.

•ఒక మిషను సేవ చేయుటకు సిద్ధపడుటకు మీరు చేయాలని వారు సిఫారసు చేసేదేమిటని మీ ప్రాంతములోని మిషనరీలను అడుగుము.

•సేవ, లేఖన అధ్యయనము, మరియు దినచర్య పుస్తకమును వ్రాయుట వంటి ముఖ్యమైన కార్యక్రమాలను కలిపి, మీ సమయాన్ని ప్రభావవంతంగా నిర్వహించుట నేర్చుకొనుము.

•ఒక కుటుంబ సభ్యునితో మాట్లాడినప్పడు, ఇటీవల మిమ్మల్ని ప్రేరేపించిన లేఖనమును పంచుకొనుము. ఆ లేఖనము గురించి మీరు ఆలోచించే దానిని వివరించుము.

•మీ స్నేహితులను వారి మతములు మరియు వారు నమ్మేదాని గురించి అడుగుము. మీ నమ్మకాలను పంచుకొనుటకు సమ్మతించుము. వారిని సంఘమునకు లేక ప్రోత్సాహకార్యక్రమాలకు ఆహ్వానించుము.

మీ మిషను సిద్ధపాటు మధ్యలో మీరున్నారని మీరు గుర్తించినప్పడు, ప్రభువు యొక్క నమ్మకము మరియు ఆత్మ యొక్క సహవాసమునకు మరింత యోగ్యులుగా ఉండు జీవితమును మీరు జీవించగలరు.

ప్రతిఒక్కరు ఇప్పడు ఏదైనా చేయగలరు

1.మీ వయస్సు ఎంతైనప్పటికిని, ఇతరులకు సహాయపడుటకు మీరు ఏదైనా చేయగలరని అధ్యక్షులు ఉక్‌డార్ఫ్ బోధిస్తున్నారు. మీ దినచర్య పుస్తకములో లేక కాగితముపై, మీ వరములు మరియు సామర్థ్యములను వ్రాయుము. మీ వరములేవని వారనుకుంటున్నారో మీ తల్లిదండ్రులను అడుగుము.

2.ఇతరులకు సహాయపడుటకు మీ వరములను మీరేవిధంగా ఉపయోగించవచ్చును?

3.మీ వరముల జాబితా చివరిలో, ఈ వారము సహాయపడుటకు ఆ వరములను మీరూపయోగించగల ఒక విధానమును వ్రాయుము.

© 2012 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11.

First Presidency Message, July 2012 యొక్క అనువాదము, Telugu. 10367 421

# దర్శించి బోధించు సందేశము, జూలై 2012

## ప్రేమ మరియు సేవ ద్వారా మన శిష్యత్వమును రుజువు చేయుట

ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము.

విశ్వాసము • కుటుంబము • ఉపశమనము

ఆయన మర్త్య జీవితకాలమంతా, యేసు క్రీస్తు ఇతరులకు పరిచర్య చేయుట ద్వారా వారికోసం తన ప్రేమను చూపారు. ఆయన అన్నారు, "మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను" (యోహాను 13:35). ఆయన మాదిరినుంచారు మరియు "(మన) సహాయము అవసరమున్న వారికి సహాయము" (మోషైయ 4:16) చేయవలెనని మనల్ని కోరుచున్నారు. ఇతరులకు సేవ చేయుటకు మరియు ఆయన వలె ఎక్కువగా అగుటకు వారికి అవకాశమిస్తూ, ఆయన తన పరిచర్యయందు తనతోపాటు పని చేయమని తన శిష్యులను పిలిచెను.1

క్రింది వాటిని చేయుట ద్వారా మనము దర్శించువారి కోసం మన ప్రేమను మనము చూపినప్పుడు దర్శించు బోధకులుగా మన సేవ మన రక్షకుని పరిచర్యకు దగ్గరగా పోలి ఉంటుంది:2

•వారి పేర్లు మరియు వారి కుటుంబ సభ్యుల పేర్లను గుర్తుంచుకొనుము మరియు వారితో పరిచయము కలిగియుండుము.

•వారిని తీర్పు తీర్చకుండా వారిని ప్రేమించుము.

•వారిని కావలికాయుము మరియు రక్షకుడు చేసినట్లుగా, "ఒకని తరువాత ఒకరి," (3 నీఫై 11:15) విశ్వాసమును బలపరచుము.

•వారితో నిజాయితీగల స్నేహములను ఏర్పరుచుము, వారి ఇళ్ళు మరియు మిగిలినచోట వారిని పరామర్శించుము.

•ప్రతీ సహోదరి గురించి శ్రద్ధ తీసుకొనుము. పుట్టిన తేదీలు, ఉత్తీర్ణతలు, వివాహములు, బాప్తీస్మములు, లేక ఆమెకు అర్థవంతమైన ఇతర సమయాలను గుర్తుంచుకొనుము.

• క్రొత్త మరియు తక్కువ చైతన్యముగల సభ్యులను సమీపించుము.

• ఒంటరివారిని లేక ఓదార్పు అవసరతగల వారిని సమీపించుము.

లేఖనముల నుండి

3 నీఫై 11; మొరోనై 6:4; సిద్ధాంతము మరియు నిబంధనలు 20:47

మన చరిత్ర నుండి

“క్రొత్త నిబంధన యేసు క్రీస్తునందు విశ్వాసమును సాధన చేసిన పేరుగల మరియు పేరులేని స్త్రీల వృత్తాంతములను కలిగియున్నది. . . . ఈ స్త్రీలు మాదిరికరమైన శిష్యులుగా మారారు. . . . (వారు) యేసు మరియు ఆయన శిష్యులతో ప్రయాణించారు. ఆయన పరిచర్యలో సహాయ పడుటకు వారు తమ వస్తువులను ఇచ్చారు. ఆయన మరణము మరియు పునరుత్థానము తరువాత, (వారు) విశ్వాసులైన శిష్యులుగా ఉండుట కొనసాగించారు.”3

“సంఘ పరిచారకురాలగు” (రోమా 16:1) ఫీబే అను పేరుగల స్త్రీని గూర్చి పౌలు వ్రాసాడు. అతడు జనులను “ఆమెకు మీవలన కావలసినది ఏదైన ఉన్నయెడల సహాయము చేయుము: ఆమె అనేకులకు సహాయురాలై యుండెను” (రోమా 16:2). ఫీబే మరియు క్రొత్త నిబంధనలోని మిగిలిన గొప్ప స్త్రీలచేత చేయబడిన రకమైన సేవ ఉపశమన సమాజ సభ్యులు---నాయకులు, దర్శించు బోధకులు, తల్లులు, మరియు ఇతరులతో నేడు కొనసాగుచున్నది---వారు అనేకులకు సహాయకులు లేక ఉపకారులుగా పనిచేయుచున్నారు.”4

వివరణలు

1.*నా రాజ్యములో కుమార్తెలు: చరిత్ర మరియు ఉపశమన సమాజము యొక్క కార్యము (2011), 105 చూడుము.*
2.*చేతిపుస్తకము చూడుము: సంఘ నిర్వహణ* (2010), 3.2.3 చూడుము.
3.*నా రాజ్యములో కుమార్తెలు, 3.*
4.*నా రాజ్యములో కుమార్తెలు, 6.*

అదనపు సమాచారము కొరకు, www.reliefsociety.lds.org. చూడుము.

నేనేమి చేయగలను?

1.ఇతరులను పోషించుటకు నా సామర్థ్యమును నేనేలా వృద్ధి చేయగలను?
2.నేను వారిని ప్రేమిస్తున్నానని నేను కావలికాయు సహోదరీలు ఎరుగుదురని తెలియునని నిశ్చయపరచుటకు నేనేమి చేయుచున్నాను?

అన్ని హక్కులు కలిగియున్నది. యు ఎస్ ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11. Visiting Teaching Message, July 2012 యొక్క అనువాదము. Telugu. 10367 421